

# ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 24 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5


## పే పాయింట్ల పేరుతో..

# నిలువు దోపిడి

**ఆదివాసీలను అడ్డంగా దోచుకుంటున్న కొందరు వ్యాపారులు**

**ఖాతాదారులకు సేవాలందించడంలో బ్యాంకర్లు విఫలం.....**

**మండల వ్యాప్తంగా పుట్టగొడుల్లా పే పాయింట్లు**

**ములకలపల్లి, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:** పే పాయింట్ల పేరుతో ఆదివాసీలను అడ్డంగా దోచుకుంటున్న వ్యాపారస్తులు, మండల వ్యాప్తంగా కిరాణా షాపు నుంచి టి కొట్టు వరకు ఎక్కడ బడితే అక్కడ పుట్టగోడుగుల్లా పుట్టుకొస్తున్న పే పాయింట్ల పేరుతో, ఆదివాసీలు, నిరక్షరాస్యులను ఆసరా చేసుకుని నిలువు దోపిడీ చేస్తున్నారు. అకౌంట్ లో నగదు తీయాలన్న, డబ్బులు ఉన్నవి లేనివి చూడాలన్నా నూటికి రెండు రూపాయలు ఇవ్వాల్సిందే, సోమవారం కొబ్బరిపాడు చెందిన ఒక మహిళా తన ఖాతాలో ఎంత ఉందో తెలుసుకోవడానికి మండల కేంద్రంలోని ఒక మెడికల్ షాపు వద్దకు వెళ్లగా షాపు యజమాని మీ ఖాతాలో రెండు వేల రూపాయలు ఉన్నాయి అని చెప్పి ఇరవై రూపాయలు చార్జీ తీసుకుంటాడు సదరు షాపు యజమాని, నగదు చూసినందుకు కూడా నూటికి రెండు రూపాయలు ఇవ్వాలా అని సదరు మహిళ భర్త ప్రశ్నించడంతో సదరు షాపు యజమాని పోలీస్ కేసు పెడతా అంటూ బెదిరించినట్లు సమాచారం. ఇలాంటి ఘటనలు మండల వ్యాప్తంగా కోకొల్లలుగా జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మండలం లోని జగన్నదాపురం, పూసుగూడెం, ములకలపల్లి, పొగళ్లపల్లి, తిమ్మపేట, గ్రామలే కాక మండలంలోని చిన్న గ్రామాలను సైతం వదలకుండా పే పాయింట్లు నిర్వహిస్తూ, అమాయక ఆదివాసీలను దోచుకుంటున్నారు. కొందరు ఇంకొంచెం ముందగు వేసి ఆధార్ పే వంటి ఆప్ ల సహాయంతో, డోర్ డెలివరీ సైతం నిర్వహిస్తూ ప్రభుత్వం అందుచే సంక్షేమ పథకాలైన రైతు బంధు, ఉపాధిహామీ, ఆసరా పింఛను డబ్బులను సైతం కాజేస్తున్న ఘటనలు మండలం లో కోకొల్లలుగా ఉన్నాయి. ఖాతాదారులకు సేవలెనదించాల్సిన బ్యాంకర్లు ఖాతాదారులు బ్యాంకులకు వెళితే, విసుక్కుంటూ, బయట చూపించుకోండి, డ్రా చేయండి అంటూ పరోక్షంగా వారికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు సైతం వినిపోయిస్తున్నాయి. ఆధార్ సంబంధిత పే పాయింట్ నడిపే వ్యక్తి వస్తే బ్యాంకుల్లో నగదు ఉంటుంది. అదే సామాన్య ప్రజలు సంక్షేమ పథకాల నగదు కోసం వెళితే మాత్రం మండలంలోని బ్యాంకు లలో నగదు ఉండదు అనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మండలంలో అనధికారికంగా నిర్వహిస్తున్న పే పాయింట్ల ను కట్టడిచేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## పాఠశాల పనులు, పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



2లో

## బలరాం నాయక్‌ను...

# గెలిపించండి...

**కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుని కాంక్షిస్తూ**

**సన్నాహక సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు**



2 లో

కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుని కాంక్షిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ఆసక్తికరమైన ప్రకటన చేశారు. మావోయిస్టు పార్టీ ఏ ప్రజల బాగు కోసం అడవిలో ఉండి పోరాడుతుందో అదే ప్రజల అభివృద్ధి కోసమే తాము కష్టపడుతున్నామని అందుకే ఎన్నికలకు ఎలాంటి ఆటంకం కల్పించవద్దని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు.

■ దుమ్ముగూడెం, ప్రజాజ్యోతి

# బలరాం నాయక్‌ను గెలిపించండి : తుమ్మల

**దుమ్ముగూడెం, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి**

సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం లో ఉన్నప్పుడు బలరాం నాయక్ అనేక అభివృద్ధి పనులు భద్రాచలంలో చేయించారు. రెండవ బ్రిడ్జి మరియు కరకట్ట అభివృద్ధి బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వచ్చినవే.మా అన్న నందమూరి తారక రామారావు దయవల్ల ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు లభించింది.సీతమ్మ సాగర్ పూర్తి చేస్తే ఎత్తిపోతల పథకం ద్వారా 10 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చు. భద్రాచలం నుంచి రాజమండ్రి కి నేషనల్ హైవే ఏర్పాటు చేసుకున్నాం ,భద్రాచలం నుంచి జగదల పూర్ వరకు నేషనల్ హైవే ఏర్పాటు చేసుకున్నాం. నెల రోజులు కార్యకర్తలు పని చేసి బలరాం నాయక్ నీ గెలిపించండి మీకు మేము అందరం జీతగాళ్ళ లాగా పని చేస్తాం.దుమ్ముగూడెం మండలం లో పామాయిల్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేస్తాం.దేశం లో పామాయిల్ ఎక్కడ పండుతుంది అంటే తెలంగాణ రాష్ట్రం లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పండుతుంది అని నిరూపిస్తం. రాముల వారి కళ్యాణానికి రెండవ బ్రిడ్జి పూర్తి చేస్తాం అని చెప్పాం పూర్తి చేశాం. కరకట్ట కూడా ఈ వర్షాకాలం




కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. 2 లక్షల రుణ మాఫీ వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం రోజు లోపు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతు నష్ట పోతే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపడతాం అని మాట ఇస్తున్న ప్రతి రైతు కి ప్రతీ పంటకి నష్ట పోతే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నిన్న మొన్న వచ్చిన గాలి దుమ్ముకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు నష్టపరిహారం ఇస్తం. రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ ,ప్రియాంక గాంధీ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అన్ని ఏర్పడాలి ప్రజలకి యువతి కి రావాలి అంటే కాంగ్రెస్ కేంద్రం లో రావాలి. మెజారిటీ పార్లమెంట్ సభ్యులను మనం గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం పై కేంద్రం లో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. భద్రాచలం రాముల వారి దృష్టి బలరాం నాయక్ పై ఉంటే బలరాం నాయక్ బాహుబలి గా మారుతాడు. పనులు కాకపోతే ఎమ్మెల్యే తెల్లం నీ గల్లా పట్టు కొండి లేక పోతే నన్ను నిలదీయండి. కేంద్రం లో రానున్నది కాంగ్రెస్ మహబూ బాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గా బలరాం నాయక్ భారీ మెజారిటీ తో గెలువన్న న్నారు. మావోయిస్టులు చంపుతం అని బెదిరించారు. ప్రజల కోసం చావడానికి అయిన సిద్ధమే అని చెప్పాం. అన్ని పార్టీలు ఏకమై గెలిపించే వ్యక్తి బలరాం నాయక్ రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు. వేసి బలరాం నాయక్ నీ గెలిపించండి అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు వీరయ్య ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,దుర్గాప్రసాద్, చింతి రియాల రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పాఠశాల పనులు, పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

మణుగూరు, పినపాక మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పార్లమెంటు ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాండురంగాపురం ఎంపియుపిఎస్ నందు జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మరియు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ మంచినీటి కోసం నిర్మిస్తున్న సంపును పాఠశాలకు దూరంగా కాకుండా దగ్గరగా నిర్మించాలని, పాఠశాలలో పనులన్నీ వారంలో రోజుల్లోగా పూర్తిచేయాలని ఏ ఏ పీ ఎస్ చైర్మన్ మరియు మండల అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు కేవలం 38 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని రాబోయే విద్యా సంవత్సరంలో బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేరేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు, అనంతరం పాండురంగాపురంలో మహిళలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది మహిళలు అక్కడ 10 ఇళ్లకు నెలరోజులుగా నీళ్లు రావడంలేదని కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీ రెండు రోజుల్లో పైప్ లైన్ వేసి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సుందరయ్య నగర్ గొత్తి కోయల ఆవాసములను సందర్శించి తాగునీటి సదుపాయాలు పాఠశాల వసతులు మరియు వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సుందరయ్య నగర్ అంగన్వాడి పాఠశాల నందు టీచర్ పోస్ట్ కాళీ ఉన్నదని గుర్తించిన జిల్లా కలెక్టర్ మూడు రోజుల్లో డిప్యూటేషన్ పై వేరొక టీచర్ ను నియమించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాత గుంపులో నీళ్లు రావడం లేదు అని తెలుపగా వెంటనే చేతి పంపు లేదా ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని కల్పించాలని ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించారు.సుందరయ్య నగర్ గ్రామస్తులు వారి ఆవాసము నుండి అకినేపల్లి మల్లారం వరకు రోడ్డు కావాలని కలెక్టర్ ను అడగగా ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎటువంటి నూతన పనులు చేపట్టకూడదని కాబట్టి ఎన్నికల పూర్తి అయిన అనంతరం రోడ్డు నిర్మాణం చేపడతామని కలెక్టర్ తెలిపారు. జడ్పీహెచ్ఎస్ జానంపేట నందు జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు మరియు ఎన్నికలు నిర్వహించే బడే రూములను తనిఖీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహించబడే రూములో నందు ఏవైనా చిన్న చిన్న రిపేర్లు ఉన్నచో వెంటనే పూర్తి చేసి ప్రతి రూమ్ లో నాలుగు లైట్లు నాలుగు ఫ్యాన్లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, పనులన్నీ వారం రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు మండలంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా జడ్పీహెచ్ఎస్ మణుగూరు నందు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ పరిసరాలు, పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేసి, ఒకే ఆవరణంలో స్ట్రాంగ్ రూమ్, మరియు పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్లు ఉన్నందున తగిన విధంగా భారీ కేడింగ్ చేయవలసిందిగా తాసిల్దార్ సూర్యనారాయణ ఆదేశించారు. తాగునీటి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, మిషన్ భగీరథ నలిని, పినపాక తాసిల్దార్ టి సూర్యనారాయణ, మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు, ఎంఈఓ లు, ఏపిఎం లు, ఏపీవోలు, ఈసీలు, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో ప్రచారం చేసిన అభ్యర్థి పోరిక బలరాం నాయక్

**భద్రాచలం, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి**







పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రచారం చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ .మార్నింగ్ వాకర్స్ తో సమావేశమైన బలరాం నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, తనను ఎంపీగా గెలిపిస్తే ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ప్రయత్నిస్తానని, పంచాయతీ గా ఉన్న భద్రాచలం పట్టణాన్ని మున్సిపాలిటీగా మారుస్తానని, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడాకారుల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని, అంతేకాకుండా గత కొంతకాలంగా పట్టణంలో పేరుకుపోయిన అనేక సమస్యలపై దృష్టి పెట్టి భద్రాచల పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు తోటకూర రవి శంకర్,పట్టణ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్,డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి,బొలిశెట్టి రంగారావు,రాస మల్ల రాము,ఎస్ కె అలీ పాషా,సిద్ధి గణేష్,బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటీల పనుల నిర్వహణ పూర్తి బాధ్యత హెడ్ మాస్టర్ లదే : జిల్లా కలెక్టర్ ప్రియాంక

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లకు సంభందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయు లకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణ పై పూర్తి స్థాయిలో సమయం కేటాయించి, పాఠశాలలో నాణ్యమైన పనులు జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తగు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించిన పనులను, పాఠశాల స్థాయిలో నిర్వహించుటకు, పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదికన, పనులన్నింటినీ పారదర్శ కంగా పూర్తి చేయాలని, మే 30 నాటికి ఈ పనులన్నీ పూర్త య్యే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ముఖ్యం ఒగా పోలింగ్ స్టేషన్ లు ఉన్న పాఠశాలలలో ఈ పనులను వారం లో పూర్తి అయ్యేటట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కమిటీ లలో గల విలేజ్ ఆర్గనై జర్లు పూర్తి స్థాయిలో పాల్గొని పనులు సవ్యంగా జరిగేలా చూడాలని సూచించారు. కమిటీ సభ్యుల సహకారంతో పనులను ప్రారంభించేందుకు తగు చర్యల ను తీసుకోవా లని సూచించారు. మంగళవారం నుండి పాఠశాల లకు వేసవి సెలవులైనప్పటికిని పాఠశాలలో నాణ్యతతో కూడిన పనులు జరిగే విధంగా, ప్రధానోపాధ్యా యులు అందుబా టులో ఉండి పనులన్నీ పూర్తయ్యే విధంగా బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాల లలో విద్యార్థు ల ఎన్రోల్మెంట్ ను పెంచే విధంగా హెచ్ ఎం లు కృషి చేయాలని సూచించారు. మండల స్థాయిలో ఈ పనులను, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేసి, ఎప్పటి కప్పుడు తగు రిపోర్టును జిల్లాకు పంపించవలసి ఉంటుం దని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీమతి విద్యా చందన , జిల్లా విద్యాధికారి ఎంకటేశ్వర్ చారి , జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు సతీష్ కుమార్, సైదులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఏం ఎన్ వో లు, ప్రధానోపా ధ్యాయులు, సి ఆర్ పి లు, ఎం ఐ ఎస్ లు పాల్గొన్నారు.



# ఊర చెరువును అభివృద్ధి చేయడం పట్ల ఆనందం

**చెరువు అభివృద్ధికి 30 లక్షలు కేటాయింపు**

**రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి**






*బూర్గంపహాడ్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:*

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పాదాల చెంత నుండి ఈ రెండు రాష్ట్రాలకు రోటరీ గవర్నర్ గా సేవలందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. నాగినేని రెడ్డిపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ..గత 30 సంవత్స రాల నుండి రోటరీ సేవలో ఉన్నానని ఆయన అన్నారు. ఈ రోటరీ సేవలో భాగంగా మన ప్రాంతానికి ఇర వెండి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును రోటరీ ద్వారా చేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఇర వెండి ప్రాంతం మొత్తం బై గ్రావిటీ వాటర్ అందు బాటులో ఉందన్నారు. అదేవిధంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం మొత్తాన్ని బాగు చేయాలన్న ఉద్దేశం తో గతంలో 89 లక్షల రూపాయలతో పైప్ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోవడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా బ్రష్ స్కూల్ కి 2001లో ఫిజియోథెరపీ వాయిస్ తరఫున పరికరాలను అందజేయడం జరిగిం దన్నారు. బూర్గం పహాడ్, భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాంతాల్లో కొన్ని వందల బోర్ వెల్స్ ను ఐటీసీ సంజయ్ సింగ్ సహకారంతో ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఐటీసీ సహకారంతోటే ఇర వెండి ప్రాజెక్టు, బ్రష్ స్కూల్ ప్రాజెక్ట్ చేయగలిగామని గుర్తు చేశారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం నా సొంత ఊరు చెరువును ట్యాంకుబండ్ రీతిలో అభివృద్ధి చేయాలని ఎంతో మంది గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. నా స్వగ్రామానికి చెరువును తీర్చిదిద్దే అవకాశం ఆ భగవంతుడు నాకు ప్రసాదించడం సంతోషంగా ఉంద న్నారు. ఒక హైదరాబాదు క్లబ్ ద్వారా, మరొక ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా, డిస్ట్రిక్ట్ గవర్నర్ డెసిగ్నేటెడ్ ఫండ్ ద్వారా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధికి 30 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. రోటరీ ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్ నుండి అనుమతి లభించిందని వెల్లడించారు. మే రెండవ వారం నుండి పనులను మొదలుపెట్టి జూన్ కంటే ముందుగానే పనులు పూర్తి చేసే విధంగా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ చెరువు ఎల్లప్పుడూ నిండుగా ఉండటంవల్ల పంటలు మెండుగా పండుతాయి అని ఆయన ఆకాంక్షించారు. చెరువు చుట్టుపక్కల వాకింగ్ ట్రాక్ ఉండడంవల్ల గ్రామస్తు లకు ఉపయోగపడుతుందని, వాకింగ్ చేయడం ద్వారా ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ సహ కారంతో, ప్రభుత్వం సహ కారంతో లైటింగ్ ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు. ఐ టి సి సహకా రంతో సిట్టింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తామ న్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఐటిడిఏ పిఓ ప్రతీక జైన్ హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. కొన్ని ప్రభుత్వ విద్యాల యాల్లో బాలికలకు మరుగుదొడ్ల సమస్య ఉందని తన దృష్టికి వచ్చిం దని, ఆ సమస్యను నివృత్తి చేసేందుకు పై అధికారులను సంప్రదించడం జరిగిందని, అతి త్వరలో ప్రభుత్వ విద్యాలయాల్లోని బాలికలకు మరుగు దొడ్ల, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ లు, నాప్కిన్ వెండింగ్ మిషన్లు ఏర్పాటుకు కార్యక్రమానికి రూపకల్పన చేసామని అన్నారు. ఐటిసి సహకారంతో రాను న్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్య క్రమాలు చేసే అవకాశం ఉంద న్నారు. ఐ టి సి సిఎస్ఆర్ నిధుల ద్వారా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు సహకరిస్తే సుమారు కోటి రూపా యల వరకు వెచ్చించి గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని అన్నా రు. ఊర చెరువు చుట్టూ మినీ ట్యాంక్ బండ్ లా తయారు చేసే బాధ్యత నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తు న్నానని, అన్ని అనుకున్నట్లుగా జరిగితే మే నెల మొదటి వారంలో ఊర చెరువును ట్యాంక్ బండ్ లా తీర్చిదిద్ది జూన్ మొదటి వారంలోగా ఘనంగా ప్రారంభోత్సవం చేసుకుం దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూ రెడ్డి చందా రెడ్డి, పత్తి వెంకటేశ్వర్ రెడ్డి, గాద పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

**- పూజల్లో పాల్గొన్న కొత్వాల**



*పాల్వంచ, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:*

పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామునుండే పూజారి బృందావనం రామకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అభిషేకం, ఆకు పూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అసమానమైన భక్తికి, అనంతమైన శక్తికి ప్రతీక హనుమాన్ జయంతి అని కొత్వాల అన్నారు. ఆంజనేయస్వామిని భక్తితో కొలిస్తే, ఆయన అనుగ్రహంతో శక్తిని, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"



*పాల్వంచ, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:*

మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ ఆదేశాల మేరకు మంగళవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో వైభవంగా "చండీహోమం" నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీ హోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ హోమంలో 9 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/ రుసుము చెల్లించి చండీ హోమంలో పాల్గొన్నారు. చండీహోమం అనం తరం అర్చకులు, వేదపండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీ-ర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేశారు. అనంతరం చండీ హోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు. ఈ హోమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించిన బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

**రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి..**

**ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ**




*పాల్వంచ, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:*

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను త్వరగితిన అమలు చేయాలని రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ..వ్యవసాయ రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని దానికి నిదర్శనమే రైతు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని రైతుల విరోచక పోరాట ఫలితంగా వెనక్కి తగ్గినప్పటికీ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతులకు అందించేందుకు తీవ్రమైన కృషి చేస్తుందని విమర్శించారు. వేదికలపైరైతే రాజు అని, రైతే దేశానికి వెన్నుముకని ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించడంలో విఫలం చెందారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలని, నాణ్యమైన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలకు రైతులంతా సంసిద్ధం కావాలని కోరారు. రైతుల సమస్యల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సిగ్గుచేటు అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రైతులకు అనేక హామీలను ఇచ్చిన మోడీ వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నాలు కొనసాగిస్తూ వస్తున్నారని ఇప్పుడు ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టోలో కనీసం రైతుల ఊస ఎత్తకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా రైతుల ముందున్న ఏకైక మార్గం వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపటమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర నరేంద్ర, జిల్లా ఆఫీసు బేరర్స్ కల్లూరి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, చిరు మామిడి వెంకటేశ్వరరావు, గుగులోత్ రామచందర్, సీతారాంరెడ్డి, సుబ్బారెడ్డి, కమటం సురేష్, కోటి నాగేశ్వరరావు, రామచందర్ తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు




**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా మాలోత్ కవిత మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను యంపి అభ్యర్థితో పాటు జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఇల్లందు, మహబూబాబాద్



మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ నాయక్, శంకర్ నాయక్ లు ఎన్నికల జిల్లా నోడల్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, నాయకులు దేరంగుల పోశం, పివి కృష్ణారావు, గిన్నారపు రాజేష్, షేక్ చాంద్ పాషా, నెమలి నిఖిల్, పూదూరి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

ప్రాథమిక ఉన్నత పాఠశాల సోంపల్లి నందు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులచే వారి తల్లిదండ్రుల పాదాలను పువ్వులతో పాదపూజను నిర్వహించి అనంతరం పరీక్షల ప్రగతి పత్రములను అందించడం జరిగింది. అనంతరం గురుకులం సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు సన్మానించడం జరిగింది. బాగి వెంకట్ రావు విద్యార్థులకు కేకు, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ కేవీ గాదేన ర్సి రెడ్డి, బాగి వెంకట్రావు ఏఏ,పిసి చైర్ పర్సన్ అనిత ,మీడియా ప్రతి నిధి వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నా రు.

## జేకే ఓసి పొడిగింపు ప్రాజెక్టు త్వరగా ప్రారంభించాలని వినతి





**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాలో నూతనంగా ప్రారంభించనున్న జేకే ఓసి పొడగింపు ప్రాజెక్టును త్వరితగతిన ప్రారంభించాలని ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సంస్థ డైరెక్టర్ ( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ ) వెంకటేశ్వర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 1886లో అప్పటి డెక్కన్ కంపెనీ లిమిటెడ్ నుండి ప్రస్తుత సింగరేణి కాలరీస్ వరకు ఇల్లందులో బొగ్గు ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు పదివేల మంది కార్మికులతో కలకలలాడిన ఇల్లందు నేడు 600 మందికి పరిమితమైందని పేర్కొన్నారు. ప్రస్తుత జెకె ఓసి కాలపరిమితి త్వరలో ముగియనున్నందున జేకే ఓసి పొడిగింపు ప్రాజెక్టును కాలయాపన చేయకుండా ప్రారంభించాలని కోరారు. ఓబీ, కోల్ రెండు ప్రైవేటు కాంట్రాక్టు ద్వారా పనులు చేయాలని సంస్థ ఆలోచిస్తుందని తెలిపారు. అలా జరిగితే అసలే అరకొర కార్మికులతో ఉన్న ఇల్లందు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ఇల్లందులో పనిచేసే కార్మికులు సగం మంది వేరే ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, గత ఓబి కాంట్రాక్టర్ లేకున్నప్పటికీ ఓబీ, కోల్ పనులు చేసి అత్యధిక ఉత్పత్తితో సింగరేణిలో జేకే ఓసి ని మొదటి స్థానంలో నిలిపామన్నారు. నష్టాలతో నడిచే ప్రాజెక్టుల కన్నా ఇల్లందు ఏరియా పారిశ్రామిక నైపుణ్యం, అనుభవం గల కార్మికుల కారణంగా ఎంతో మెరుగైన ఫలితాలు సాధిస్తుందని గుర్తు చేశారు. జేకే ఓసి పొడిగింపు ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాలని, కోల్ ఎక్స్పోజ్ పనులను సింగరేణి కార్మికులతోనే కొనసాగించి, ఇల్లందు చరిత్రను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ పడిదల నవీన్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఆర్. బాబురావు, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తుల వివరాల లెక్కింపుకు ప్రత్యేక కార్యచరణ

**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**



మున్సిపల్ ఆస్తుల వివరాల లెక్కింపు కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆస్తుల వివరాలు తెలియజేయడంలో పారదర్శకతతో పాటు 5 సంవత్సరాలలో పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఆస్తులు పెంచిందా తగ్గించిందన్న అనే వివరాలు పట్టణ ప్రజలకు తెలుస్తుందని సదుద్దేశంతో వివరాలు వెల్లడించేందుకు కసరత్తులు మొదలు పెడుతున్నా మని పేర్కొన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి ఎన్ని ఎకరాల భూమి ఉన్నదో, బిల్డింగులు, వెహికల్స్ తదితర అంశాలతో పూర్తిస్థాయిలో ఆస్తుల వివరాలు సేకరించి ప్రజలకు అతి త్వరలో వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ప్రతి 5 సంవత్సరాలకు ప్రతి పాలకవర్గం వెల్లడిస్తే ప్రజలకు నిబద్ధత పాటు పాలకవర్గం మున్సిపల్ ఆస్తులు పెంచేందుకు ఎంత కృషి చేసిందో తెలుస్తుందని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ యొక్క పనుల వివరాలు ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయం ప్రతి ఒక్కటి కూలంకషంగా వెల్లడిస్తామన్నారు.

## ప్రయాస ప్రయాణం..

### - ఆర్టీసి ప్రయాణం వద్దంటున్న పురుషులు..
### - గుండాల - ఇల్లెందు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ కావాలంటున్న ప్రయాణికులు.

**గుండాల, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి**

వ్యాయా ప్రయాసలతో కూడిన ప్రయాణం ఇబ్బందిగా మారింది. గుండాల నుండి ఇల్లెందు ఆర్టీసీ బస్సులు తక్కువగా ఉండడంతో బస్సుల్లో సిట్టింగ్ కెపాసిటీ మించి ప్రయాణిస్తున్నారు. ఒక బస్సులో 55 మంది సిట్టింగ్ ఉండాల్సిందిగా ఆర్టీసీ చెప్తుంటే ప్రయాణికులు 120 నుంచి 140 మధ్య ఎక్కుతున్నారు. దీంతో ప్రయాణించే ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడంతో మహిళలు అధికంగా వివిధ పనులకు వెళుతూ పురుషులకు ఆర్టీసీ బస్సుల్లో



ఎక్కడం ఇబ్బందిగా మారింది. నిత్యం బస్సుల్లో వృద్ధులు వికలాంగులు గర్భిణీ మహిళలు బాలింతలు ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరకక ప్రయాణించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇల్లందు నుండి గుండాలకు బస్ సర్వీసులు పెంచడంతోపాటు గుండాల నుండి ఇల్లెందు ఎక్స్ప్రెస్ సర్వీస్ లను ఏర్పాటు చేసి ప్రయాణికులను ఇబ్బందుల నుండి కాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ లో ముగ్గురు సొసైటీ డైరెక్టర్లు చేరిక



**టేకులపల్లి, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో బేతంపూడి సొసైటీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు డైరెక్టర్లు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ లో చేరగా యంపి అభ్యర్థి మాలోత్ కవిత పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, కార్యదర్శి బోడా బాలు నాయక్, బిఆర్ఎస్ మండల నాయకులు లక్కినేని శ్యాంబాబు, ఎం.డి మౌలానా, బర్మావత్ శివ, కుమ్మరి కిరణ్, జరుపుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ములకలపల్లి, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

ఇటీవల కాలంలో ఆన్లైన్ మోసాలు ఎక్కువైయ్యాయని, వేలల్లో పెట్టుబడులు పెడితే కోట్లలో డబ్బులు వస్తాయనే వారి మాటలు నమ్మి, మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ములకలపల్లి ఎస్సై రాజమౌళి అన్నారు. మంగళవారం ఏర్పటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఆన్లైన్ లో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో లాభాలు వస్తాయని మోసగాళ్ళ వలలో పడి ఇప్పటికి 17 మంది లక్షల్లో మోసపోయారని నితమకు సమాచారం ఉందని, ఎక్కువ డబ్బులు వస్తాయని, వల వేసే యాప్ లను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఓటిపి లు పంచు కోవ డం చేయకుదన్నారు. ఎవరైనా సైబ ర్ నేరగాళ్ళ సమాచారం తెలి సిన, మోసపోయిన వెంటనే 1930 సైబ ర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి పిర్యాదు చేయాలని తెలిపారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఐటిడిఏ పీ ఓ: ప్రతీక్ జైన్




**బూర్గంపాడు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

ప్రతి ప్రాణకోటికి ఆహారంతో పాటు మంచి నీరు అనేది తప్పనిసరి అని,ఎండలు ముదురుతున్నందున ప్రజలు వారి అవసరాల నిమిత్త ము ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు వారి యొక్క దాహార్తిని తీర్చడానికి ఇటువంటి చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు సారపాక లోని మెయిన్ సెంటర్ లో ఐటీసీ మరియు సారపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి మొదలుకొని వయసొచ్చిన వృద్ధుల వరకు ఇతర పనులు నిమిత్తం ఎండను సైతం లెక్కచేయకుండా బయటికి వస్తుంటారని, ఒకానొక సమయంలో మంచినీరు ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని వారి యొక్క దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రాలు ఉపయోగపడతాయని, సారపాక పారిశ్రామిక ప్రాంతమని ఎక్కువ శాతం ప్రజలు తప్పనిసరిగా ఇతర పనుల నిమిత్తం వస్తుంటారని, ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిరోజు చలివేంద్రంలో మంచినీరు అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ ఈవో ప్రత్యేక బాధ్యత తీసుకొని, వారి యొక్క సిబ్బందిని చలివేంద్రాన్ని సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని దాహం తీర్చుకోడానికి వచ్చే ప్రజలకు మాత్రం తప్పనిసరిగా స్వచ్ఛమైన చల్లటి మంచినీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ తరఫున చెంగల్ రావు, జి పి ఈవో మహేష్ ,రోటరీ ఇన్ భద్రాద్రి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

**భగవన్నామ స్మరణతో మార్మోగిన చర్ల పురవీధులు**

**శోభాయాత్రలో అలరించిన కళారూపాలు**

**విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు**





**చర్ల, 23 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**

ధర్మ పరిరక్షణే ధ్యేయంగా, సనాతన హిందూ ధర్మాన్ని ఎలుగెత్తి చాటేలా సనాతన దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని అన్ని దేవాలయాల ఉత్సవ విగ్రహాలతో మండల పరిధిలోని తేగడ గ్రామం నుండి మొదలై చర్ల మండల కేంద్రంలోని పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా ఒకే మండలంలోని అన్ని దేవాలయాలను అనుసంధానం చేసుకొని ఆయా ఆలయ కమిటీలను ముందుగానే సమన్వయపరిచి ఒక్కతాటిపై తెచ్చి అత్యంత శోభాయ మానంగా పుర వీధులలో భగవాన్నామ స్మరణ చేస్తూ శోభాయాత్ర నిర్వహిం చారు. చిన్నారులు మహిళలు కోలాటం నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి చర్లకు చెందిన శివ్వారపు వీర భోగచారి దంపతులు ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు. శోభాయాత్రలో వీరవెల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి అంజి నేతృత్వంలోని నాదస్వర బృందం, నాయకుల కొత్తూరు గ్రామానికి చెందిన పాలెం సత్యనారాయణ నేతృత్వంలోని అడుగుల భజన, నరసరావుపేట వారి వీరశైవ విన్యాస కళారూపాలు ఆకట్టుకున్నాయి.

# మహిళలు స్వశక్తితో అభివృద్ధి చెందాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్

**భద్రాచలం, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి.**

గిరిజన మహిళలు ఇంటి పట్టునే ఉండి సమయాన్ని వృధా చేయకుండా స్వశక్తితో ఇంటి అవసరాలకు సంబంధించిన వస్తువులను తయారుచేసి వాటిని అమ్మకం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఓం శక్తి గ్రూప్ ఆదివాసి బృందం మహిళలు తయారుచేసిన సెంట్ ఫినాయిల్, సర్ఫ్ ,క్యాండిల్స్ వస్తువులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 మంది ఆదివాసి మహిళలు ఒక గ్రూపు ఏర్పాటు చేసుకొని సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో సెంట్ ఫినాయిల్ ,సర్ఫ్ ,క్యాండిల్స్ తయారు చేయడం గురించి శిక్షణ తీసుకొని గ్రూప్ మహిళలు అందరూ కలిసి కొంత డబ్బును సేకరించి ఇంటి వద్ద సొంతంగా ఈ యొక్క సరుకులను తయారు చేసుకొని వాటిని అమ్మి ఆర్థిక అభివృద్ధి చెందడం చాలా సంతోషమని అన్నారు. ప్రస్తుతం మీరు తయారు చేసిన సామానులకు తాత్కాలికంగా మార్కెటింగ్ చేసుకోవ డానికి వెసులుబాటు కల్పిస్తానని పాఠశాలలో తెరవగానే ఆశ్రమ పాఠశాలకు వసతిగృహాలకు సరఫరా చేయడానికి అవకాశం కల్పిస్తామని ఆయన గ్రూప్ మహిళలకు హామీ ఇచ్చారు. సిఆర్పిఎఫ్ 141 బెటాలి యన్ కమాండెంట్ రితీష్ ఠాగూర్ మరియు ప్రీతి స్త్రీ ఆధ్వర్యంలో ఈ వస్తువుల తయారీ శిక్షణను తీసుకు న్నామని తయారుచేసిన వస్తువులను ప్రస్తుతము ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయడానికి వారిని సంప్ర దించడం జరిగిందని భవిష్యత్తులో దీనిని చిన్న తరహా పరిశ్రమలు గా మలచుకొని మా కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గ్రూప్ మహిళ అధ్యక్షురాలు కొండ్రు సుధారాణి పిఓ కి తెలిపారు. అనంతరం గ్రూప్ మహిళలు తయారుచేసిన ఆదివాసి వంటకా లను రుచి చూసి శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 141 కమాండెంట్ ప్రీతి శ్రీ, గ్రూప్ మహిళలు సీతామాలక్ష్మి, లత ,హర్షిని, వసుంధర, తిరుమల ,రాజ్యలక్ష్మి ,హరిణి, వసంత, అనసూయ, తిరుపతమ్మ, గీత, తదితరులు పాల్గొన్నారు.






# బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలి





**ఇల్లందు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, రానున్న వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఇల్లెందు ఏరియాలో పర్యటనలో భాగంగా జేకే5 ఓసీలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జీయం జాన్ ఆనంద్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపరితల గనుల్లో ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అనంతరం జీయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ఓసీ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు గతంలో పరిశీలించిన స్థలాన్ని సందర్శించి ఈ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్, సహజ వనరులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే ఇల్లందు ఏరియా మనుగడకు దోహదపడుతుందన్నారు. ఇల్లందుకు పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేకే ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పులి పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, సర్వే అధికారులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఏరియా ఎస్టేట్ అధికారి శివ కుమార్, సెక్యూరిటీ అధికారి మహేష్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీతో రెండు సెల్ ఫోన్‌లను పట్టుకున్న పోలీసులు



**గుండాల, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:**

ఏప్రిల్ నెల లో అనుకోకుండా రెండు ఫోన్ పోగొట్టుకొని గుండాల పోలీస్ స్టేషన్ నందు బాధితులు ఫిర్యాదు చేయగా... బాధితుల యొక్క ఫిర్యాది మేరకు గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ టెక్నాలజీని ఉపయోగించి నాలుగు రోజుల వ్యవధిలోనే పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పోలీస్ స్టేషన్కు తెప్పించి బాధితులను పిలిపించి ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుండాల ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఇప్పటివరకు సుమారు 16 ఫోన్లను అప్పగించామని ఇకమీదట ఫోన్ పోగొట్టుకున్న వారు బాధపడాల్సిన పనిలేదని వెంటనే గుండాల పోలీస్ స్టేషన్కు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారు ప్రవేశపెట్టిన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఫోన్లను వెతికి పట్టుకొని బాధితులకు అప్పగించటం చాలా సంతోషంగా ఉందని దీనియందు కృషిచేసిన గుండాల పోలీస్ సిబ్బంది వెంకట్, రాంబాబు, మంగీలాల్ ,రాము ,సత్యనారాయణ లను ప్రత్యేకంగా సత్కరించి ఇటువంటి మరెన్నో సేవలు చేస్తూ బాధితులకు అండగా ఉండాలన్నారు.